విశాలాంధ్ర కృష్ణా జిల్లా

11న నేషనల్ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారం, కృష్ణా జిల్లా న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న పలు మీటింగ్లలో భాగంగా శనివారం మచిలీపట్నం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో 1వ అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసులు సత్వరం పరిష్కారానికి సహకరించ వలసిందిగా 1వ అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కెవిఆర్ కృష్ణయ్య,లోకల్ జ్యూడిషల్ ఆఫీసర్స్, మచిలీపట్నం డి.ఎస్.పి మసూమ్ భాష, డిఆర్‌ఓ వెంకటేశ్వరరావు, మచిలీపట్నం బార్ ప్రెసిడెంట్ పి ఎస్ ఆర్ కె ప్రసాద్, వివిధ బ్యాంకు మేనేజర్లు, బిఎస్ఎన్ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

13లోపు నష్టపరిహారాలపై
వినతి పత్రాలు అందజేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : 216 జాతీయ రహదారి నష్టపరిహారం రానివారు ఈ నెల 13వ తేదిలోగా కలెక్టరు వారి కార్యాలయంలో అర్జీదాఖలు చేసుకోవచ్చని జిల్లా జాయింట్ కలెక్టరు డా. అపరాజిత సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా 216- జాతీయ రహదారి అభివృద్ధికి కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, మచిలీపట్నం, చల్లపల్లి, మోపిదేవి మండలాల్లో పట్టాభూములను సేకరించడం జంగిందని, దీనికి సంబంధించి రైతులందరికి నష్ట పరిహారం ఇప్పటికే చెల్లించడం జంగిందని తెలిపారు. అయితే కొంత మంది రైతులు పరిహారం అందలేదని, డ్రైనేజి, మంచినీటి సమస్యలపై స్పందన కార్యక్రమానికి వస్తున్నారన్నారు. కావున 216- జాతీయ రహదారికి సంబంధించి నష్ట పరిహారం అందని వారు, ఇతర త్రా ఎలాంటి సమస్యలున్న సంబంధిత డాక్యుమెంటు ప్రూఫ్ తో ఈ నెల 13వ తేదీలోగా జిల్లా కలెక్టరు వారి కార్యాలయ ఆఫీసు పని వేళల్లో అర్జీలు దాఖలు చేసుకోనవచ్చని జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ తెలిపారు.

క్యాలెండరు ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : బధిరుల ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆవిష్కరించారు. ఎన్టీఆర్, కృష్ణాజిల్లా బధిరుల ఉద్యోగుల 2023 సంవత్సరపు క్యాలెండరు శనివారం తన చాంబర్లో ఆయన ఆవిష్కరించారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లా బధిరుల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎస్. పాండురంగారావు, సహాయ అధ్యక్షుడు బి. లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యక్షులు డి.శివశంకర్, కార్యదర్శి టి.టి.దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీ షేక్ ముస్తఫా, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి ఎ.నాగదీప్తి, కార్యవర్గ సభ్యులు పి.కృష్ణకుమారి, వి. గ్రైయకుమార్, యస్.వి.శాస్త్రి నూతన సంవత్సర క్యాలండరు ఆవిష్కరణలో పాల్గొన్నారు.

ఆయుష్షు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : గూడవల్లిలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వారిచే ప్రతి నెల మొదటి శనివారం ఆయుష్ నిర్వహిస్తున్న వైద్య శిబిరం శనివారం గూడవల్లి సచివాలయం-1లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కీళ్ళవాతం, గ్యాస్ ట్రబుల్, దగ్గు, జలుబు, చర్మవ్యాధులు, మొదలైన వ్యాధులకు రోగులను పరీక్షించి సుమారు 27 మందికి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైద్యాధికారి డాక్టర్ కె. సునీత. సిబ్బంది పి. కోటేశ్వరరావు, డి.ప్రదీప్, యోగ టీచర్ స్వాతి, ఈఓలు మస్తాన్‌రావు, వెంకటేశ్వరరావు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రోత్సాహానికి 'రోటరీ' ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పమిడిముక్కల : ఉయ్యూరు రోటరీక్లబ్ సేవలలో భాగంగా మంటాడకు చెందిన బీటెక్ విద్యార్థి ఎస్.జె.వరుణ్ కి విద్యా ప్రోత్సాహం నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు రోటరీ అధ్యక్షులు సిహెచ్ టి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ సేవాభావం కలిగి ఉంటుందని దానిలో భాగంగా చదువు నిమిత్తం రోటరీ ఆధ్వర్యంలో దాత పులి శ్రీరామ్ కళ్యాణ్ మంటాడ కు చెందిన ఎస్.జె.వరుణ్ తండ్రి కి పైకము అందచేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి నాగ సుబ్రహ్మణ్యం సయ్యద్ అనీష్ పులి శ్రీనివాసరావు ఎంబివి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పక్షాల గొంతునొక్కేందుకే జీఓ-1

చల్లపల్లిలో జీవో ప్రతులు దహనం చేసిన అఖిలపక్ష నేతలు

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవోను తీసుకువచ్చిందని అఖిలపక్ష నేతలు ధ్వజమెత్తారు. చల్లపల్లిలో శనివారం సాయంత్రం సీపీఐ, సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు నిరసన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో-1 ప్రతులను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఆర్టికల్ 19 ప్రకారం భావ ప్రకటన అనేది మన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కు అని దానిని హరించే అధికారం జగన్‌మోహనరెడ్డికి లేదన్నారు. ప్రతిపక్షలకు అధికార పార్టీ నాయకులను ప్రజల పక్షాన ప్రశ్నించే హక్కు ఉందన్నారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి వాళ్ళ తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల అందరూ పాదయాత్రలు బహిరంగ ప్రదేశాల్లో సభలు సమావేశాలుచేసి నిర్వహించిన సంగతి జగన్‌మోహన్‌రెడ్డి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చేసేటప్పుడు కూడా రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు ఇలాంటి జీవోలు ఇచ్చి ఉంటే వీళ్ళు పాదయాత్ర చేయగలిగేవారా అంటూ నీలాదీశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి బ్రిటీష్ కాలంనాటి చట్టాలను జీవుల రూపంలో తీసుకొచ్చి సభలు ర్యాలీలపైన నిషేధాన్ని విధిస్తూ జీఓ తీసుకువచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కటం సరికాదన్నారు. వెంటనే జీవో 1 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు రావి బాబురావు, కొలుసు వీరాంజనేయులు, సిద్ధాబత్తుల వాసు, చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, తెలుగుమహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, రావి చిట్టి, జల్లూరి ప్రసాద్, షేక్ నబీఘోరి, మోర్ల ప్రసాద్, గోవాడ చంటి, బి.కనకదుర్గ, వార్డుసభ్యులు అంబటి భువనేశ్వరరావు, షేక్ సిలార్, కాంగ్రెస్ నేత మీర్ రిజ్వాన్, కొండేటి భాస్కరరావు, సీపీఎం నేతలు యద్దనపూడి మధు, వాకా రామ చంద్రరావు,కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

జీఓ-1 రద్దు చేయాలి

విశాలాంధ్ర-మోపిదేవి : ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవోను తీసుకువచ్చిందని సీపీఐ, సీపీఎం నేతలు ధ్వజమెత్తారు. మోపిదేవి తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం పార్టీ నాయకులు తమ నిరసన తెలిపారు. జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో-1ని రద్దు చేయాలని, ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోపిదేవి వెంకటరావు, బండి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది రామమోహనరావు, కోసూరు రామాంజనేయులు, సీపీఎం నాయకులు బండి ఆదిశేషు, మద్దాల వెంకటేశ్వరరావు, ధోని సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

జీఓ-1 రద్దు చేయాలని కోరుతూ ...
రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-మచిలీపట్నం : చీకటి చట్టం జీఓ1ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం లాయర్ అసోసియేషన్ నాయకులు ఎస్ వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ సమస్యలు, సభలు సమావేశం పెట్టుకోవడం అనేది భారత రాజ్యాంగం ఇచ్చిన ప్రజలకు హక్కు అన్నారు. వైఎస్ జగన్ పరిపాలన ప్రజల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత అన్ని ప్రధాన పార్టీలపై ఉందన్నారు. జగన్‌రెడ్డి దోపిడీ విధానాలను ప్రజల దృష్టికి తీసుకొని వెళ్తున్నారని అక్కసుతో బ్రిటిష్ కాలం నాటి జీవోలను బయటికి తీసుకు వచ్చారని ఆయన అన్నారు.

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ 1861లో జీఓ-1 ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం భారతీయులపై ప్రయోగించిన చట్టమని, ఆ చట్టానికి ఆనాడే ఎవరు భయపడలేదని, జీవోని వెనక్కు తీసి కొనకపోతే రానున్న రోజుల్లో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురు కొనాల్సి వస్తుందని ఆయన అన్నారు. కందుకూరులో, గుంటూరులో సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి జీవోలు తీసుకురావడం చాలా దారుణం అన్నారు. ఈ విధానాన్ని తిప్పి కొట్టాలని అవసరమైతే ఆ జీవో రద్దు చేసేవరకు ప్రతిపక్షాలన్నీ పోరాడుతామన్నారు. బందరు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ చరిత్రలోనే ప్రతిపక్షాలను పునాదులతో సహా తుడిచి పెట్టేయాలని చూసిన ఏ ప్రభుత్వము బతికి బట్టకట్టినట్లేదని ఇకనైనా మీ ఆలోచన మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. మీలాంటి మనస్తత్వం కలిగిన వారికి ముమ్ముందు గడ్డు కాలమే గాని మంచి జరిగిన దాఖలాలు లేవని ఆయన అన్నారు.సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వేడుకలు చేసుకోవాల్సి పరిస్థితి నుండి ఈ ప్రభుత్వం నల్ల జీవో ని ఈ సంవత్సరం కానుకగా ఇచ్చిందని, ఈ జీవోలను తెచ్చి ప్రజాసంఘాలనోళ్లను నొక్కాలని చూస్తున్నారని ఈ జీవోని వెనక్కి తీసుకునేంతవరకు మనమందరం కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ అధిక ధరలతో ఒక పక్కన ప్రజలు బాధపడుతూ ఉంటే ఈ నల్ల జీవో ని తీసుకురావడం జగన్మోహన్ రెడ్డి ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, భవన్ నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు మోదుమూడి నాగరాజు, గోపు సత్యనారాయణ, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ అధ్యక్షులు వై కోటేశ్వరరావు, గద్దం రాజు, పుప్పాల ప్రసాదరావు, జై రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా
సహకార వ్యవస్థ పని చేస్తుంది

విశాలాంధ్ర-చల్లపల్లి : సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార వ్యవస్థ పని చేస్తోందని కొడాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీరం వెంకట సత్యనారాయణ (నానీ), చల్లపల్లి పీఏసీఎస్ చైర్ పర్సన్ పాగోలు నాగ సీతా రామారావు అన్నారు. చల్లపల్లి నారాయణరావు నగరుకు చెందిన సొసైటీ సభ్య రైతు మార్గాని వీరేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా రైతు కుటుంబానికి చల్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. కేడీసీసీ బ్యాంక్ సహాయం రూ.6వేలు, పీఏసీఎస్ సంఘ సభ్యుల సంక్షేమ నిధి నుంచి రూ.10వేలు, సొసైటీ నిధుల నుంచి రూ.4వేలు అందచేశారు. చల్లపల్లి పీఏసీఎస్ సభ్య రైతు, లక్ష్మీపురం పంచాయతీ శివారు చింతల మడకు చెందిన సూదాని సురేష్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం చేశారు. చల్లపల్లి పీఏసీఎస్ సాయాన్ని కొడాలి ఏఎంసీ డైరెక్టర్, లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్మన్ శీరం వెంకట సత్యనారాయణ (నానీ) చేతులమీదుగా అందచేశారు. కార్యక్రమంలో లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యులు నూకల వెంకటేశ్వరరావు, సొసైటీ సీఈఓ తోట కృష్ణారావు, పర్సన్లు వేముల ఏడుకొండలు పాల్గొన్నారు.

పింఛన్‌కు అర్హతే ప్రామాణికం : ఎంపీపీ ఇందిర

విశాలాంధ్ర-కూచిపూడి : పింఛన్ల పంపిణీ అర్హతే పామాణికమని, సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డి ప్రభుత్వం నిజాయితీగా, నిష్పక్షపాతంగా లబ్దిదారులకు అందజేస్తున్నట్లు ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పీటీసి రాజులపాటి పార్వతి పేర్కొన్నారు. మొవ్వలో మండవ జానకి రామయ్య సులోచన, క్షేత్రయ్య కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం జరిగిన వైయస్సార్ ఫెంక్షన్ కానుక కొత్త పింఛన్లను లాంఛనంగా పంపిణీ చేసినవారు లబ్దిదారులను ద్దేశించి ప్రసంగించారు. ఈ మండలంలో 21 గ్రామాలలో 266 మంది లబ్దిదారులు ఎంపిక కాగా కొందరికి మంజూరు పత్రాలతో పాటు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, వైస్ ఎంపీపీలు కందుల వెంకట కోటేశ్వరరావు, డొక్కు వెంకటేశ్వరరావు, ఎండిఓ జి సుధా ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, అధికారులు,అధికార పార్టీ నాయకులు, పలువురుసర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 16 సచివాలయాల లబ్దిదారులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన : పెడన నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు సేకరించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని అందుకు అనుగుణంగా మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ జిల్లా అధికారులను ఆదేశించారు. పెడన మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడానికి అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి డిఎం శ్రీధర్, డీఎస్ఓ పార్వతి, పౌర సరఫరాలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా 1వ తేదీన పింఛన్ ఇవ్వాలి

విశాలాంధ్ర-గన్నవరం : పింఛన్ దారులకు ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని గన్నవరం తాలూకా పెన్షన్ల సంఘం అధ్యక్షులు ఆవుటపల్లి మోహన రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బుద్దవారం రిటైడ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఉద్యోగుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రిటర్డ్ ఉద్యోగులు పెద్ద వయసు గలవారు వీరికి బిపి, సుగర్ వ్యాధులు ఉండటం వల్ల ప్రతి నెల సుగర్ వ్యాధికి మందులు వాడాలి జీతాలు పడకపోవటంతో మందులు కొనుకోవటానికి ఇబ్బందుకు గురౌతున్నారని అన్నారు. గన్నవరం తాలూకా రిటర్డ్ ఉద్యోగులు 28-2-2023 తేదీలోపు గన్నవారం సబ్ ట్రెజరిలో పింఛన్‌దారు లైఫ్ సర్టిఫికెట్, పి పి నెంబర్ ఆధారకార్డు,లింక్ చేసిన ఫోన్ నెంబర్లు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వల్లి సాహెబ్ వెంకటేశ్వరవు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సే మా సంస్థ లక్ష్యం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : జమాతి ఇస్లాం హింద్ సంస్థ సమాజ శ్రేయస్సే ముఖ్య లక్ష్యంగా పనిచేస్తుందని ఆ సంస్థ జాతీయ కార్యదర్శి తన్వీర్ అహ్మద్ అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ జమాతి ఇస్లామీ హింద్ సంస్థ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ సంస్థ ముస్లిం ఆర్గనైజేషన్ అయినప్పటికీ మిగిలిన కుల, మతాలకు అతీతంగా అందరిని కలుపుకొని పనిచేస్తుందని అన్నారు. గత 75 సం..గా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, సమాజసేవకు ముందు ఉంటామన్నారు. అలాగే ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఎక్కువగా చేపడతామన్నారు.మానవాళి అందరికీ సృష్టి కర్త ఒక్కరేనని దైవ ఆదేశం ప్రకారం జీవిస్తే సమాజంలో శాంతి భద్రతలు లోపించవన్నారు. కోవిడ్‌లో దేశంలో ప్రజలకు అవసరం మేరకు సేవా కార్యక్రమాలకు 200 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జమాత్ ఇస్లాం హింద్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రఫీ, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అక్బర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహమ్మద్ కరీముద్దీన్, అసిస్టెంట్ మీడియా సెక్రెటరీ ఇమ్రాన్, నగర అధ్యక్షులు ముహషిఫ్ బెగ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో 'ఇదే కర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైసీపీ పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు నిత్యవసర ధరలు అమాంతంగా పెంచడంతో ప్రజలు ఇదే కర్మ అంటూ ప్రశ్నిస్తున్నారని టీడీపీ మైనారిటీ నాయకులు ఎం.ఎస్ బేగ్, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం విజయవాడ విద్యాధరపుం నాలుగు స్తంభాల సెంటర్ ప్రాంతంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రజలు ఈ వైసీపీ పాలనలో విసిగిపోయారని, రాష్ట్ర అభివృద్ధి తిరోగమనంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ పార్టీ అధ్యక్షులు శివ శర్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఖండవల్లి సాంబశివరావు, నాయకులు బడుగు గణేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బీమా తక్షణ సాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చల్లపల్లి నారాయణరావు నగర్ కు చెందిన అబ్దుల్ షరీఫుద్దీన్(బుజ్జి)కు ప్రభుత్వ భీమా వర్తించటంతో తక్షణసాయం రూ.10వేలను కుటుంబ సభ్యులకు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి శనివారం అందచేశారు. భీమా పథకంలో మిగిలిన రూ.4.90లక్షలు నామినీ బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కార్యదర్శి పి.సుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME
RAJANEEDURGA MUNNALURI (Old Name) W/o. PUVVADA SAI VENKATA ANIL KUMAR, R/o. D.No.1-65, Srikakulam Village, Ghantasala Mandal, Krishna District - 521132, A.P., have changed my name to **PUVVADA RAJANI DURGA**. Hereafter my name is known as **PUVVADA RAJANI DURGA**.

ఎస్సీ రైల్వేలో ఆర్‌పీఎఫ్ అత్యుత్తమ పనితీరు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దక్షిణ మధ్య రైల్వేలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) అత్యుత్తమ పనితీరు ప్రదర్శించిందని, ముఖ్యంగా జీవన్ రక్షలో భాగంగా 52 మందిని (23 మంది స్త్రీలు,25మంది పురుషులు) ప్రాణాలను కాపాడారు. గడిచిన ఏడాదిలో ఎస్సీ రైల్వేలో ఆర్.పి.ఎఫ్ సాధించిన ప్రగతిని శనివారం అధికారులు తెలిపారు. కొందరు ఆత్మహత్యాయత్నం చేసుకుంటున్న సమయంలో ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ద్వారా రక్షించారు. ముఖ్యంగా "ఆపరేషన్ ఏ హెచ్ టి "కింద పిల్లల మానవ అక్రమ రవాణా చేసే 8 మంది వ్యక్తులను అరెస్టు చేయడం ద్వారా 40 మంది పిల్లలు మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తుల వారి నుండి రక్షించబడ్డారు.మానవ అక్రమ రవాణాలో 46మందిని రక్షించగా అందులో 34 మంది అబ్బాయిలు 12 మంది బాలికలు ఉన్నారు. పిల్లలు గత ఏడాది 68 మంది మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులను ఆర్.పి.ఎఫ్ సిబ్బంది అరెస్టు చేశారు.సీసీటీవీ ఫుటేజీ ద్వారా 48 మంది వ్యక్తులను గుర్తించి వారి నుండి రూ.97,07,130/ విలువగల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు."పరేషన్ కింద రూ.4.99 కోట్ల విలువైన ప్రయాణీకుల లగేజిని తిరిగి గుర్తించారు.ప్రయాణీకుల మర్చిపోయిన వస్తువులను భద్రపరచడంలో సహాయం అందించారు అలాగే మర్చిపోయిన అసలు ప్రయాణికులను సిబ్బంది గుర్తించి తిరిగి వారికి అప్పగించారు. 2022 సంవత్సరంలో 4.99 కోట్ల కంటే ఎక్కువ విలువైన 2,060 మంది ప్రయాణికులు వస్తువులను తిరిగి స్వాధీనం చేసుకున్నారు."ఆపరేషన్ నార్కోస్" కింద 78 మంది వ్యక్తుల అరెస్టుతో ఆర్ పి ఎఫ్ సిబ్బంది రూ.8.26 కోట్ల కంటే ఎక్కువ విలువైన మాదకద్రవ్యాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.నార్కోస్ స్మగ్లింగ్‌లో భాగంగా 70 మంది అరెస్టుతో రూ.1.26 కోట్ల కంటే ఎక్కువ విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.చోరీలకి పాల్పడ్డ 448 మంది వ్యక్తులనుండి రూ. 4.43 కోట్లను స్వాధీనం చేసుకున్నారు.సిసి టి వి లో నిక్షిప్తమైన సమాచారం (ఫీడ్) సహాయంతో చోరీ అయిన మొత్తం సొత్తు రూ.2.43 లక్షలను తిరిగి రాబట్టారు.ఈ ఘటనకు పాల్పడిన 05 మందిని ఆర్ పి ఎఫ్ సిబ్బంది అరెస్ట్ చేశారు. గత ఆగష్టు 31న బంగారు ఆభరణాలు, మొబైల్ చోరీకి సంబంధించి రైల్మేదార్కు ద్వారా పిర్యాదు అందగానే వెంటనే స్పందించిన సిబ్బంది తక్షణమే మానవ మేధస్సుతో ఈ కేసును ఛేదించి చోరీకి గురి అయిన దాదాపు రూ.1.44 లక్షలు తిరిగి స్వాధీనం చేసుకున్ని నిందితుడిని అరెస్టు చేశారు.ఈ విధంగా ఆర్ పి.ఎఫ్ అధికారులు,సిబ్బంది అనునిత్యం ఎంతో అప్రమత్తతో రైల్వే ఆస్తులను,ప్రయాణీకుల భద్రతను కాపడుతు ఉంటారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందిపెట్టొద్దు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానం ద్వారా చేపడుతున్న ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు సేకరణపై శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ దాన్యం సేకరణ కార్యక్రమం చాలా పారదర్శంగా జరుగుతుందని, గతంలో కంటే ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పటికీ కొంతమంది మిల్లర్లు, రాజకీయ పార్టీల నాయకులు దీనిపై కావాలని అసత్య ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. సివిల్ సప్లై డిఎం ఏ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 27 వేల మంది రైతులు నుండి ధాన్యాన్ని సేకరించగా, 16,000 మంది రైతులకు డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. మిగిలిన వారికి త్వరలోనే డబ్బులు వేస్తామనిలి లిచెప్పారు. గతంలో వలె కాకుండా ధాన్యం అమ్ముకునేందుకు సంచులు, రవాణా, లేబర్ ఛార్జీలు రైతులు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కొత్త విధానం ద్వారా 90శాతం మంది రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, 10శాతం మంది రైతులు చిన్న చిన్న ఇబ్బందులు కలుగుతుంటే దానినే కొంతమంది భూతద్దంలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై పనిగట్టుకుని ప్రచారం చేస్తున్న, రైతులకు నష్టంలి లిచేకూర్చేలా ప్రవర్తించిన 12 మంది మిల్లర్లపై విచారణ చేస్తున్నామని, ఇందులో వారి తప్పులు ఉంటే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ పార్వతి డిసిఓ పణి కుమార్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఆరు మండల్ చెందిన తహసీల్దార్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, పి.ఏ.సి.ఎస్ చైర్ పర్సన్స్, సి.ఈ.ఓ లు పాల్గొన్నారు.

ఘనంగా ఈశ్వరయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐఎస్ఎఫ్ పూర్వ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పుట్టినరోజు సందర్భంగా శనివారం విద్యార్థి యువజన సంఘాల మిత్ర బృందం విజయవాడ నగరంలోని దాసరి భవనం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ప్రగతిశీల భావజాలం శాస్త్రీయ సోషలిజం కవితా నినాదాలతో తయారు చేసిన ప్రత్యేక కేకును కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కోశాధికారి ఎమ్ సాయికుమార్ యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర మాజీ నాయకులు మోతుకూరి అరుణకుమార్ యువజన సమాఖ్య కృష్ణాజిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు నాయకులు లంకె సాయి, అయ్యప్ప, తదితరులు ఈశ్వరయ్యను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయ ప్రగతిశీల భావాలు ఉన్న ఏఐఎస్ఎఫ్‌లో బాధ్యతలు నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని, విద్యార్థి దశ నుండే మార్క్సిజం, సైద్ధాంతిక ఆలోచన, ప్రశ్నించే తత్వం, పోరాడే గుణం ప్రతి ఒక్కరిలో అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో సుధీర్, జగదీష్, రంజిత్, వెంకన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

నాస్తిక హేతువాద భావజాలాన్ని

కమ్యూనిస్టులు ముందుకు నడిపించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-విజయవాడ : ప్రగతిశీల ఉద్యమం, ప్రశ్నించే గొంతుకలపై దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని, నాస్తిక హేతువాద భావజాలాన్ని కమ్యూనిస్టు శక్తులు ముందుకు నడిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ఉద్ఘాటించారు. నాస్తికోద్యమ ప్రముఖులు అమరులు గోరా, సరస్వతి గోరాల జయంతి పురస్కరించుకుని అంతర్జాతీయ నాస్తిక సమ్మేళనం నగరంలోని విజయవాడ బెంజి సర్కిల్ సమీపంలోని నాస్తిక కేంద్రం ఆవరణలో శనివారం ప్రారంభం అయింది. రెండు రోజుల పాటు జరిగే సమావేశాల్లో ప్రపంచంలోని పలు దేశాలతో పాటు దేశంలోని ఏపి తెలంగాణా, తమిళనాడు,ఒడిస్సా, పంజాబ్,మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి నాస్తికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మోడరన్ రేషనలిస్ట్ పత్రిక సహా సంపాదకులు వీరస్వామికుమరేసన్ , స్థానిక తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్ మోహన్ రావు, రాష్ట్ర మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు పాల్గొని సభల్ని లాంఛనంగా ప్రారంభించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సంస్కరణ ఉద్యమంలోనూ, నేటి సమాజంలో ఉన్న మూఢ విశ్వాసాల నిర్మూలన కోసం ఆనాటి గోరా నుండి నేటి తరం వరకు చేస్తున్న కృషి గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా వక్తగా పాల్గొన్న ఈశ్వరయ్య మాట్లాడుతూ ఆనాటి శాస్త్రవేత్తలు బ్రూనో, కోపర్నికస్ నుండి నేటి హేతువాదులు, జర్నలిస్టులు మేధావి వర్గం నరేంద్ర దబోల్కర్, గోవింద పన్సారే, గౌరీ లంకేష్ వరకు మతోన్మాదుల చేతుల్లో హత్యకు గురయిన వారేనని అవేదన వ్యక్తం చేశారు. దక్షిణాదిన పెరియార్, గోరా వంటి వారి సాగించిన భావజాలాన్ని మరింత ముందుకు నడిపించాల్సిన ఆవస్యకత ఉందని అన్నారు. జి సమరం వికాస్ గోరా అధ్యక్షతన జరిగిన సభలో భారత హేతువాద సంఘాల సమాఖ్య అధ్యక్షులు నరేంద్ర నాయక్, దనేశ్వర్ సాహు, నియంత, సీపీఐ ప్రజా సంఘాల నుండి నాస్తికులు మోతుకూరి అరుణకుమార్, పల్లవోలు రమణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

23వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడు నుండి జుజ్జూరు గ్రామానికి మార్చటం ఎవరి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమని వీరులపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ సీనియర్ నాయకులు వట్టికొండ చంద్రమోహన్ ప్రశ్నించారు. శనివారం ఆయన మాట్లాడుతూ 23 రోజులుగా మండల ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా కనీస స్పందన లేకపోవడం గమనార్హం అన్నారు. 23వ రోజు దీక్షలో పాల్గొన్న మహిళలు వీరులపాడు గ్రామానికి చెందిన గడ్డం వెంకట్రావమ్మ, గడ్డం దేవకరణ, యాపోగు యశోద, చాట్ల మరియమ్మ, లంక నిర్మల, మందూరి మార్తమ్మ, ఇనపనూరు శకుంతల, గడ్డం వరమ్మ, మార్కంపూడి నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : చదువుకోవడంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాగేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని రంగాపురం బాలయోగి గురుకుల పాఠశాలలో యూటీఎఫ్ రూపొందించిన 10వ తరగతి స్టడి మెటీరియల్‌ను ఆయన శనివారం పంపిణీ చేశారు. విద్యార్థులు చదవడం వల్ల కొత్త విషయాలు నేర్చుకోగలుగుతారన్నారు.

సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నూపూర్ అజయ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సచివాలయ సిబ్బంది సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువుగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందే విధంగా పనిచేసి సచివాలయ వ్యవస్థను పటిష్ట పర్చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నూపూర్ అజయ్ అన్నారు. స్థానిక 4వ డివిజన్‌లోని గిరిపురం, బాడవపేట సచివాలయాలు, ఇందిరాగాంధీ స్టేడియం వద్ద ఉన్న 91, 92 సచివాలయాలను శనివారం జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు సచివాలయ పరిధిలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సంబంధిత అధికారులకు తెలిపి ఆయా సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను సకాలంలో లబ్దిదారులకు అందించే విధంగా సిబ్బంది ప్రజలకు తోడ్పాటు ఇవ్వాలన్నారు. సచివాలయ పరిధిలోని గృహా నిర్మాణ పథకం, ఓటిఎస్, పెన్షన్, నిత్యవసర వస్తువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా తడి, పొడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు అందించేలా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. ప్రజల నుండి సచివాలయానికి వచ్చే సమస్యలను మరల తిరిగి రాకుండా సంబందిత అధికారులతో శాశ్వత పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. ఆధార్ లింక్ ప్రక్రియ నిర్వహించే సచివాలయాల్లో అడ్రస్ మార్పులు, ఇతర మార్పులు, చేర్పుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. సచివాలయాల పరిసరాల్లో పచ్చదనంచ పరిశుభ్రతను పాటిస్తూ సమస్యల పరిష్కారానికి సచివాలయాలకు వచ్చే ప్రజలతో సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ తహశీల్దార్ వెన్నెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైస్ మిల్లులను తనిఖీ చేసిన జేసీ

ఎన్టీఆర్ జిల్లాలోని రైస్ మిల్స్ అండ్ ఫ్లోర్ మిల్లులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ శనివారం పరిశీలించారు. జిల్లా రూరల్ మండలంలోని నైనవరం గ్రామంలోని సత్యనారాయణ రైస్ అండ్ ఫ్లోర్ మిల్, సత్య గాయత్రి రైస్ మిల్లును తనిఖీచేసి ధాన్యం కొనుగోళ్ళు, సీఎంఆర్ డెలివరీ పరిశీలించారు. ఆయా మిల్లుల్లో ఇప్పటి వరకు ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, మిల్లులు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ బియ్యం వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. త్వరితగతిన సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలని, ఇంకా ఎక్కువ మొత్తంలో బ్యాంక్ గ్యారెంటీలను సమర్పించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మిల్లుదారులు ఆర్‌బీకేల ద్వారా వచ్చిన ధాన్యాన్ని లారీలను ఎక్కువ సమయం వేచి ఉండకుండా దిగుమతి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 56వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి ఆర్బీకేల ద్వారా సేకరించినట్లు తెలిపారు.

నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కంచికచర్ల : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ పెన్షన్ వారోత్సవాల కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు పెన్షన్ లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండగలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపీటీసీ నన్నపనేని నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు కాలవ పెదబాబు, చింతా రవీంద్ర, పరిటాల రాము, రాయల నరసింహారావు, పాటిబండ్ల హరి జగన్నాథరావు, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో 'స్పెషల్ యోగా శిక్షణ

విశాలాంధ్ర-మైలవరం : స్థానిక లకి రెడ్డి బలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐసిసి, సహేలి గర్ల్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థునులకు 15 రోజులు "ప్రత్యేక యోగా శిక్షణా తరగతులు" నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, యోగా ధ్యానం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జె.డి.వి. ప్రసాద్ యోగా మాస్టర్ విద్యార్థునులకు ఉపయోగపడే ఆసనాలను వాటి ప్రయోజనాలను వివరించారు, ఈ కార్యక్రమంలో 31 మంది విద్యార్థునులకు సర్టిఫికెట్స్ ను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి సి ఇంచార్జి ప్రిసైడింగ్ ఆఫీసర్ డా. పి .శోభారాణి , శ్రీమతి .కె.రాణి రుద్రమ, సహేలి మెంటర్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ మరియు సహేలి కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

జూదాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలి : ఆర్డీవో ప్రసన్నలత

విశాలాంధ్ర-తిరువూరు: సంక్రాంతి పండుగ పేరుతో జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ కోడిపందాలు నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తిరువూరు రెవిన్యూ డివిజనల్ అధికారిణి ప్రసన్నలత ఆదేశించారు. శనవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డివిజన్లోని మండల రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఆర్డీవో కోడి పందాలు జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఏసీపీ రమేష్, తిరువూరు సీఐ భీమరాజు, తహసీల్దార్లు సురేష్ బాబు, బాలకృష్ణ రెడ్డి, ఎంపీడీవోలు నాగేశ్వరరావు, పిచ్చి రెడ్డి, ఎస్ఐలు దుర్గా ప్రసాద్, పద్మారావు పాల్గొన్నారు.

'చలో కావలి' విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఎ. కొండూరు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్ ఎస్ రాజు పిలుపుమేరకు ఈనెల 10న చలో కావలి కార్యక్రమానికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వి. మునియ్య, మండల టిడిపి అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొద్దుకుళ్ళ ప్రేమరాజు కొమ్ము బాబురావు బొల్లె పోగు రామారావు టి. గణేష్ ఎస్ . నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ళ లేఅవుట్ల పరిశీలించిన కమిషనర్ దినకర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వణుకూరులోని జగనన్న ఇళ్ళ లేఅవుట్లను నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం పరిశీలించారు. వణుకూరులో జగనన్న ఇళ్ళ లేఅవుట్‌లలో ఇప్పటి వరకు పూర్తి అయిన ఇళ్ళను పరిశీలించి, ఇంకా జరగాల్సిన గృహ నిర్మాణాల మౌలిక వసతుల పనులు వేగవంతం చేసి లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జగనన్న ఇళ్ళ లేఅవుట్స్‌లో జరుగుతున్న పనులను పరిశీలించి 24 గంటలు కరెంటు ఉండే విధంగా త్రీ-ఫేస్ విద్యుత్ ఏర్పాటు చేయాలని, లే అవుట్స్‌లోని రోడ్లు అన్నీ ఈ నెలాఖరులోపు పూర్తి చేయటంతో పాటు మంచినీటిని ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌డీఏ ఈఈ ప్రవీణ్ కుమార్, లే అవుట్ స్పెషల్ ఆఫీసర్ టీ.శ్రీనివాసు, హౌసింగ్ డీఈ విజయ్ బాబు, కాంట్రాక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ టౌన్ డివిజన్ పరిధిలోని మొఘలరాజపురం సెక్షన్ లో 7.1.23, శనివారం విద్యుత్ శాఖ విజిలెన్స్ మరియు ఆపరేషన్ అధికారులు 45 బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 156 కేసులు నమోదు చేసి రూ.8.87 లక్షల అపరాదరుసుము విధించటం జరిగింది. ఇందులో అధికంగా వాడుకుంటున్న విద్యుత్ లోడ్ తో పాటు ఒక కేటగిరీ నుండి ఇంకొక కేటగిరీ కి వాడుకుంటున్న సర్వీస్లు అలాగే తక్కువగా బిల్లు అవుతున్న సర్వీస్ లు కూడా గుర్తించి క్రమబద్దీకరించుకొనుటకు నోటీసులు జారీచేశారు. ఈ దాడులకు ముందు ఏర్పాటు చేసిన మీటింగులో డివిజన్ లోని లైన్ మాన్ లు మరియు లైన్ ఇన్స్పెక్టర్స్ కు వారి విధులు, బాధ్యతలు గురించి అలాగే ఫీల్డ్ లో లైన్ ల మీద పని చేయునపుడు తీసుకోవలసిన జాగర్తలు గురించి వివరించారు. .ఈ దాడులలో టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.సుధాకర్, విజిలెన్స్ ఏడిఈ బి.నవీన్ కుమార్, డి3 ఏడిఈ పి.శ్రీధర్, మొఘలరాజపురం ఏఈ బి.వెంకట్రావు, విజిలెన్స్ ఏఈ లు, టౌన్ డివిజన్ ఏడిఈ లు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో విజేతగా నూజివీడు జట్టు

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక శ్రీ వాహిని ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులు నిర్వహించిన ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల్లో నూజివీడు ధర్మ అప్పారావు కళాశాల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. శనివారం కళాశాలలో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు విజేతలకు బహుమతులందజేశారు. 20 జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా ఫైనల్స్ లో నూజివీడు డీఏఆర్ కళాశాల, మైలవరం లక్కిరెడ్డి హనిమి రెడ్డి కళాశాలల విద్యార్థులు తలబడ్డాయి. కళాశాల ప్రిన్సిపాల్ రంగ నాగేంద్రబాబు కోశాధికారి ఊటుకూరు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తడి వ్యర్థాల నుంచి వర్మీ కంపోస్టు తయారీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ, హరితప్రియ ప్లాంట్ లవర్స్ సొసైటీ, రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్స్టిట్యూట్‌లో 6వ రాష్ట్ర స్థాయి అగ్రికల్చర్ షో, 5వ వార్షిక గులాబీ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి తెలిపారు. నగర పాలక సంస్థ ఈ ప్రదర్శనలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శనతో పాటు సేల్సు నిర్వహించేందుకు 74వ స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరంలో లభ్యమైయ్యే తడి వ్యర్థ పదార్థాలను సేకరించి వర్మికంపోస్ట్‌లో వానపాముల ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చే కంపోస్టింగ్ విధానం గురించి వివరించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు కిలో రూ.10 చొప్పున 224 కేజీల వర్మికంపోస్ట్ ఎరువును నగర పాలక సంస్థ ఈ స్టాల్‌లో అమ్మడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్-1 ఒబెస్వరరావు, శానిటరీ ఇనస్పెక్టర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలు సమున్నతం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు సమోన్నతమైనవని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల , వాసవి ఫైన్ విజయం సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల పేరుతో వేడుకలను శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు, మహిళాలలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సంక్రాంతి అంతర్భాగమే అన్నారు. కార్యక్రమాలకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ తమ కళాశాలలో వారం రోజులు ముందుగానే సంక్రాంతి హడావుడి ప్రారంభమైందన్నారు. విద్యార్థులు సందడి చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ కృష్ణవేణి, లక్ష్మీప్రసన్న వాసవి క్లబ్ అధ్యక్షురాలు దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమ శిక్షణతో చదవాలి : ట్రాఫిక్ సీఐ సుధాకర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వన్ ట్రాఫిక్ సీఐ సుధాకర్ అన్నారు. శనివారం విజయవాడ చిట్టినగర్‌లోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టంతో చదివి పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలను తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లయన్ డా రాజు డేవిడ్ దొంతులూరి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో అతిధులు హాజరైన కార్పొరేటర్లు అత్తులూరి ఆదిలక్ష్మీ, బొయి సత్తిబాబు, సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ యం.మధుబాబు, వ్యాపారవేత్త జూజ రామ్ చౌదరి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

అమెజాన్ ఇన్ పై 'హోమ్ షాపింగ్ స్ప్రీ'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ఈ నెల 7 నుండి 8 వరకు డంబెల్స్, స్కిప్పింగ్ రోప్, ఇంకా ఎన్నో వాటితో సహా బ్లాంకెట్స్, కంఫర్టర్స్, ఫ్లాస్కు, ఓవెన్స్, కెటిల్స్, మస్కిటో నెట్స్, మరియు ఫిట్ నెస్ సామగ్రి వంటి విస్తృత శ్రేణి గృహ అవసరాలతో కొత్త ఆరంభాలు కోసం ప్రణాళిక సిద్ధం చేసినట్లు సంస్థ ప్రతినిధిలె ఒక ప్రకటనలో తెలిపారు. తమ ఫిట్ నెస్ ప్రయాణాన్ని ఆరంభించ వచ్చు, సరైన హోమ్ ఇంప్రూవ్ మెంట్ ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టవచ్చు, ఆ విధంగా చేస్తూనే ఆదా కూడా చేయచ్చని తెలిపారు.

షవోమీ రెడ్‌మి నోట్ 12 సిరీస్‌తో సూపర్ కెమేరా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : దేశంలోనే నంబర్ వన్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ షవోమీ ఇండియా, మిడ్-సెగ్మెంట్ పరిధిలో స్మార్ట్‌ఫోన్ పనితీరును పునర్నిర్వచించే మూడు పరికరాలను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బారతదేశంలోని స్మార్ట్‌ఫోన్ సిరీస్‌కి తాజా చేర్పులలో స్మార్ట్‌ఫోన్ కెమెరాలో కనిపించే గొప్ప ఇమేజ్ రిజల్యూషన్, కొత్త అడాప్టివ్ సింక్ అమోల్డ్ డిస్‌ప్లేలు, 5జి కనెక్టివిటీ, నమ్మశక్యం కాని వేగవంతమైన ఛార్జింగ్ వేగం తదితర ఫీచర్లు ఉన్నాయని చెప్పారు. రెడ్‌మి నోట్12 ప్రో ప్లస్ 5జి, రెడ్‌మి నోట్12 ప్రో 5జి, నోట్ సిరీస్‌కి అనుకూల స్థాయి పనితీరును జోడిస్తుండగా, రెడ్‌మి నోట్12 5జి అద్భుతమైన సరసమైన ధరతో ప్రీమియం ఫీచర్లను మిళితం చేస్తోందని వివరించారు.

'కేఎల్‌యూ' ప్రవేశ పరీక్షా ఫలితాలు

ఫిబ్రవరి 3 నుంచి రెండవ విడత ప్రవేశ పరీక్ష.. మెరిట్ విద్యార్థులకు రూ.100 కోట్ల స్కాలర్ షిప్స్

విశాలాంధ్ర-విజయవాడ(లబ్బీపేట) : కె ఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్ లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో దేశ వ్యాప్తంగా డిసెంబర్ నెలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ శనివారం విడుదల చేశారు. విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ తరువాత ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులను ప్రోత్సాహించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో 12 ఏళ్లుగా దేశ వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కె ఎల్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో మెరిట్ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు ఇంటర్ మార్కులు, జె ఈ ఈ పరీక్షల్లో వచ్చిన పర్సెంటేజ్ ఆధారంగా తమ క్యాంపస్ లలో ఇంజనీరింగ్ కోర్సులలో చేరాలనుకునే విద్యార్థులకు 10% నుంచి 100 శాతం ఫీజులో రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఫీజు రాయితీ కోసం ప్రతి ఏటా 100 కోట్ల రూపాయల మేర ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసినట్లు సారథివర్మ వెల్లడించారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సులతో పాటు, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరాలనుకునే మెరిట్ విద్యార్థులను కూడా ప్రోత్సహించి వారికి అత్యుత్తమ విద్యను అందించేలా ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీ తరువాత విద్యార్థులు రాసే అన్ని రకాల ప్రవేశ పరీక్షలకు సిద్ధం చేసేలా ఉన్నత ప్రమాణాలతో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండవ విడత ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 3 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు, మెరిట్ స్కాలర్ షిప్ వంటి వివరాలతో పాటు యూనివర్సిటీ సాధిస్తున్న క్యాంపస్ ప్లేసెమెంట్స్, జాతీయ స్థాయి అవార్డ్స్, వసతులు వంటి పూర్తి వివరాలను వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల నిర్వహణ కన్వీనర్ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

సంక్రాంతికి ఈవీఈ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సంక్రాంతి పండుగ సందర్భంగా ఇవిఇ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ చైర్మన్ ఈడా వేదాద్రి తెలిపారు. తమ సంస్థ పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోషల్ సర్వీస్ సంస్థలకు మద్దతుగా ఈసారి సంక్రాంతి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన అవుట్ డోర్ షటిల్ క్రీడాకారులు మాత్రమే టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. టోర్నమెంట్‌లో భాగంగా సామాజిక కార్యకర్తలను సత్కరించనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిని క్రీడాకారులు 12వ తేదీ రాత్రి ఏడు గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రాత్రి 7.30 గంటలకు మ్యాచ్‌ల నిర్వహణ కోసం డ్రా తీయనున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9491596677 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని వేదాద్రి కోరారు.

అనుమానాస్పదంగా యువతి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): అనుమానాస్పదంగా యువతి మృతి చెందిన ఘటన విజయవాడ మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కృష్ణాజిల్లా బాపులపాడు మండలంకు చెందిన ఏ.లీడియా(23) మారుతినగర్‌లో ఓ గది అద్దెకు తీసుకుని, ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుంది. ఒంటరితనం, కుటుంబపరిస్థితులతో మన స్థాపంతో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మాచవరం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షటిల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఐదు జిల్లాల స్థాయి షటిల్ బాడ్మింటన్ పోటీలను శుక్రవారం రాత్రి విస్సన్నపేటలో ప్రారంభించారు. స్థానిక క్రీడాకారుడు ప్రశాంత్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ క్రీడలను ఆయన తండ్రి ప్రసాద్ ప్రారంభించారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక క్రీడాకారులు వినీల్‌రాయ్, శ్యాం, రాజహర్ష, సర్కార్, దాతలు కంభంపాటి భద్రీనాథ్, రామకృష్ణ, యశ్వంత్, స్థానిక ప్రముఖులు కొండా రాజ్‌కుమార్, అనిల్‌కుమార్, బిజక్‌రాయ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇదేం న్యాయం... ఇది ధర్మమా...?

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విద్యుత్‌శాఖ ఇష్టానుసారం విద్యుత్ బిల్లులు వసూలు చేయటం తగదంటూ స్థానిక సామాజిక కార్యకర్త జె.రంగారెడ్డి విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, తన ఇంటికి గత కొన్ని సంవత్సరాలుగా నెలకు రూ.500లోపు విద్యుత్ బిల్లు వస్తుండగా, కొద్దికాలం క్రితం ఒక్కసారిగా పెరిగి సుమారు నెలకు రూ.12వేల వరకు వస్తున్నట్లు ఆశాఖ సిబ్బంది తెలిపారన్నారు. ఇదెలా జరిగిందని ప్రశ్నిస్తే, పరిశీలన చేస్తామంటూ కొత్త మీటరుకు దరఖాస్తు తీసుకున్నారని, కొత్త మీటరు కూడా నెలకు రూ.500లోపుగానే బిల్లు చూపుతున్నా, గతంలో ఉన్న మీటరు ఖచ్చితమైందేనని, అది చూపిన పాత బకాయి మొత్తం చెల్లించాలంటూ నోటీసులు జారీ చేశారన్నారు. ఇది ఎంత వరకు న్యాయమో తేల్చాలంటూ ఆయన విస్సన్నపేట సహాయ డివిజన్ అధికారికి మరికొందరు సామాజిక కార్యకర్తలతో కలసి వినతిపత్రం అందజేశారు. తనకు న్యాయం చేయకుంటే ఈ విషయమై ఆందోళన చేసేందుకైనా సిద్ధమంటూ ఆయన తెలిపారు.

పందులను పాతపాడు తరలించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పరిధిలోని పందులు రోడ్లపై విచ్చల విడిగా సంచరిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిపించి, పారిశుధ్య నిర్వాహణకు బంగం కలిగిస్తూ అనారోగ్యాలకు కారణమవుతుండటంతో వాటి నివారణకు చర్యల్లో భాగంగా పలుమార్లు పందుల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అయితే అప్పటికీ పందుల యజమానులు పందులను విచ్చలవిడిగా రోడ్లపై వదిలి కార్పొరేషన్ ఆస్తులకు కూడా నష్టం కగిస్తుండటంతో వాటిని పట్టుకుని అటవీ ప్రాంతంలో వదులుతున్నట్లు తెలిపారు. పందులను కార్పొరేషన్ అధికారులు పట్టుకుని వాటిని చంపకుండా, అటవీ ప్రాంతంలో వదలకుండా వాటిని పందుల యజమానులకు కేటాయించబడిన స్థలంలో వదలాలని ఏపీ హైకోర్ట్ ఆదేశించినట్లు తెలిపారు. న్యాయ స్థానం ఉత్తర్వుల మేరకు నగరంలో విచ్చల విడిగా సంచరిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న పందులను పట్టుకుని పాతపాడు గ్రామంలో వదిలేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కొనసాగిన గడపగడపకూ కార్యక్రమం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలో శుక్రవారం నుంచి వేమిరెడ్డిపల్లి పంచాయతీలో ప్రారంభమైన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం కూడా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పంచాయతీ పరిధిలోని వేమిరెడ్డిపల్లి తండా, సత్తెనగూడెం గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామసర్పంచి పంతంగి విజయకుమారి, ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, ఎంపీటీసీ సభ్యుడు వి.సత్యనారాయణాచారి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, డీసీసీబీ సభ్యురాలు బి.రాణి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఆరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ విజయవాడ

E.P.NO.236/2019 IN O.S.NO. 426/2015

Between:

గొడిపేరు కళావతి (డైడ్) & టూ అథర్స్ - DHRS

మరియు

గూటాల మానస మరియు ఫైవ్ అథర్స్ - JDRS

To,

గూటాల మానస, W/o. సురేష్, D/o. పల్లెపోగు జెస్సీ, హిందువు, వయస్సు 30 సం.లు, డోర్. నెంబర్. 17-11-13, కత్తి రామయ్య వీధి, బాప్టిస్ట్ పాలెం, పేజ్జానిపేట్, విజయవాడ- 520003, యస్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పైన తెలిపిన మొదటి JDR ఎన్ని మారులు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపినను పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు సబ్ స్టిట్యూట్ ద్వారా అనగా పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు సర్వీస్ చేయగలందులకు ఆర్డర్ వేసియున్నారు. కావున పైన తెలిపిన మొదటి JDR అయిన గూటాల మానస ది: 30-01-2023న ఉదయం:10-30 ని.లకు స్వయముగా గాని, లాయురు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారు ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు విరుద్ధముగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

శ్రీ మదిరి శ్యామలరావు
శ్రీమతి నూకతోటి ప్రమీల, అడ్వొకేట్లు,
డోర్.నెంబర్ 26-16-3, మొదటి అంతస్తు,
పుయ్యూరు జమీందారు వీధి,
గాంధీనగర్, విజయవాడ 520003.

విజయవాడ, 07-01-2023